ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం,  ఫిబ్రవరి 20, 2010

పదకొండవ సమావేశము, సంపుటము I, నంబరు. 5

విరోధినామ సంవత్సర ఫాల్గుణ శు.6

**SATURDAY, THE 20TH FEBRUARY, 2010**

**ELEVENTH SESSION, VOLUME I, NO.5**

**1 PHALGUN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సూరారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

### శనివారం, ఫిబ్రవరి 20, 2010

#### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. బడ్జెట్ సమర్పణ ః

విషయం : 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010, ఫిబ్రవరి 20 వ తేది, శనివారం**
పదకొండవ సమావేశపు ఐదవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

MR. CHAIRMAN: Now, Question Hour.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా ఈ రోజు ఉ.11.15 ని.లకు క్యాబినెట్ సమావేశం ఉంది. మ.12.15కి బడ్జట్ సమర్పించాలి. కాబట్టి దాని ఆమోదం తెలిపిన తరువాత కౌన్సిల్, అసెంబ్లీలో సమర్పంచవలసి ఉంటుంది. కాబట్టి ఉ.11.00 గంటల లోపల క్వశ్చన్ అవర్‌ని పూర్తి చేస్తే, మంత్రులు క్యాబినెట్ సమావేశానికి హాజరు కావలసి ఉంటుంది. This is a request to you Sir and all the Members too.

MR. CHAIRMAN: By 11.00 a.m., we will close the question hour, otherwise, all the questions would be deemed to have been answered. Today, I have received three adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding irregularities taken place in relief and rehabilitation measures during flood and drought in Kurnool District has been disallowed.

The second adjournment motion notice given by Sri Dachuri Rami Reddy Garu and others regarding Lathi Charge and high handedness by police on 19-2-2010 at all District Collectorates, has also been disallowed.

The third and the last adjournment motion notice given by Sri M.V. S. Sarma Garu and others regarding D.S.C. selected candidates' Leader Sri Y. Someswara Reddy, Kurnool died while in agitation (Hunger strike) - Government action is immediately needed, has also been disallowed.

(INTERRUPTION)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : మేము ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చదివి వినిపించండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా.....

MR. CHAIRMAN: (addressing Sri Pochimreddy Subba Reddy) Kindly go to your seat....

(INTERRUPTION)

(Addressing Sri Puvvada Nageswara Rao) We have approved that proposal and the same will be taken up later.

SRI PUVVADA NAGESWARA RAO: In particular, we will discuss about Kurnool issue. కర్నూలు జిల్లాలో ఎలా ఉందో, ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాయిదా తీర్మానాన్ని ఇచ్చాము. పేరు చెప్పడం న్యాయం కాదు. ప్రజా ప్రతినిధుల పేర్ల మీద కూడా కరవు నిధులు వ్రాసేసారు.

మిస్టర్ ఛైర్మన్ : డిస్కస్ చేద్దాము. మీరే బిఏసిలో ప్రపోజ్ చేశారు. పెట్టుకుందాము. కమిటి కూడా అప్రూవ్ చేసింది.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అంగన్‌వాడీ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేశారు. వారి డిమాండ్ మమ్మలను స్కూల్‌కి రానివ్వకపోయినా ఫరవాలేదు కానీ, మా జీతాలు అంతా కూడా సర్పంచ్ చేతులలో పెడితే వచ్చేవి కూడా రావు. దాన్ని విత్‌డ్రా చేయాలని అన్నారు. ఇది సెపరేట్ సబ్జక్ట్‌గా చర్చించినా సరే, లేక ఈ రోజు చర్చించినా సరే.

మిస్టర్ ఛైర్మన్ : జీరో అవర్ క్రింద పోస్ట్ చేస్తాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : రాష్ట్ర వ్యాప్తంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా ఆరు నెలల క్రిందట సెలెక్ట్ అయిన అభ్యర్ధులకు ఇంత వరకు నియమించలేదు. వారంతా ఆందోళనలో ఉన్నారు. నిరాహార దీక్షలో ఉన్నారు. కర్నూలు జిల్లా నాయకుడు పై. సోమేశ్వర్ రెడ్డి మూడు రోజుల నుండి నిమ్స్ ఆసుపత్రిలో గుండె పోటుతో ఉండి నిన్న రాత్రి మరణించారు. అనంతపురంలో మరొక ఎస్‌జిటి అభ్యర్థి ఉద్యోగం లేక పొలం పనికి కూలికి వెళితే కరెంట్ మోటార్ ఆపరేట్ చేస్తూ చనిపోయారు. చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది. ప్రభుత్వం వెంటనే వీరికి పోస్టింగ్ ఇవ్వాలని వాయిదా తీర్మానం ఇచ్చాము.

CHAIRMAN: We will take up this matter...

శ్రీ ముండ్ల వెంకటశివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : నంది కొట్కూరులో విద్యార్థులకు సంబంధించి రెండు రోజుల నుండి ఇబ్బంది ఉంది. నేనూ వెళ్లాను. పరిస్థితి దారుణంగా ఉంది. కలెక్టర్‌గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది......

MR. CHAIRMAN: (addressing Sri M. Venkata Siva Reddy). I think, you are next speaker. You can discuss it on Tuesday.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, చనిపోయిన నిరుద్యోగి సెలెక్ట్ అయి నిరాహారదీక్ష చేస్తున్న నేపథ్యంలో గుండెపోటుతో మరణించారు. మీ నియోజకవర్గంలో, నా నియోజకవర్గంలో చూస్తున్నాము. అనంతపురంలో సోమేశ్వర్ రెడ్డి మృతిని దృష్టిలో పెట్టుకొని అయినా, ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్‌జిటి పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ పరిస్థితిలో

ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. నోటిఫికేషన్, ఎగ్జామినేషన్ మధ్యలో వచ్చిన అవాంతరం వల్ల జరిగింది. ......

MR CHAIRMAN: Alright, we will take up this matter later.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః రాష్ట్రంలో స్కూల్ అసిస్టెంట్స్ గురించి నోటిఫై చేసిన పోస్టులు భర్తీ చేయలేదు. కాబట్టి ఆ పోస్టులు భర్తీ చేయడానికి గత రెండు నెలల నుండి చూస్తున్నాము. అవి ఇంతవరకూ మంజూరు కాలేదు.....

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) ః అధ్యక్షా....

MR CHAIRMAN: I said we will take up this matter....Everybody wants to take part. (Addressing Sri Laxmana Rao), I know you are a Teacher, but there is limit for everything. If you want it to mention, alright, you may mention. I have already disallowed the adjournment motion notice. If you want, you can go ahead.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా......

MR. CHAIRMAN: That is how, you are wasting time of the House. These cross-talk is waste of time. ఇలా చేస్తే ఏ మ్యాటర్ కూడా రాదు. ఇక్కడ మాట్లాడతామంటే ఎలా?

(అంతరాయం)

సమయం అంతా వృధా చేస్తున్నాము.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**NETWORK AROGYA MITHRAS UNDER AROGYA SREE SCHEME**

Q. No. 41 (3649)

SRI KANDULA LAKSHMI DURGESH PRASAD (ASSEMBLY) ;

Will the Minister for Arogya Sree be pleased to state:

a) Whether it is a fact that the Network Arogya Mitras, appointed in the Corporate Hospitals for the implementation of Rajiv Arogya Sree Scheme are receiving appointment orders through agencies;
b) whether it has been brought to the notice that the persons working as Arogya Mitras at Primary Health Centres, through women groups are not getting appointment orders;
c) if so, the steps being taken in the matter; and
d) the measures being taken to reduce the disparity between the salaries of Arogya Mitras working at Corporate Hospitals and PHCs?

MINISTER FOR AROGYA SREE, HEALTH INSURANCE, 104, 108 & MEDICAL INFRASTRUCTURE (SRI PITHANI SATYANARAYANA):

a) Yes, Sir.
The appointments of Arogya Mithras in network hospitals is the sole responsibility of the Insurance Company as per MoU and it is making appointments on outsourcing basis through an agency.

b) No Sir,
The Mandal and Zilla Samakya (SHGs) are the nodal agencies which select the Arogya Mithras from among the local persons in each PHC/ CHC/ Area Hospital / Government Hospital and lend their services to the Insurance Agency.

c) Doesn't arise.

d) The role and responsibilities of Arogya Mitras at PHC and network hospitals are qualitatively and technically different and cannot be equated for same remuneration.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : ప్రపంచ వైద్య రంగ చరిత్రలో పేదవారి ముంగిట్లో నాణ్యమైన వైద్యం అందించిన ఘనత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిదే. అటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ నాయకుడూ ప్రశంసించిన నేపధ్యంలో దానికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి పితాని సత్యనారాయణగారిని మంత్రిగా వేయడం అంటే, నిజంగా ఆయనకు అది ఒక అదృష్టంగా భావించవచ్చు. మంచి కార్యక్రమానికి కొంచెం ఉపోద్ఘాతం ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్ 11 గంటలకు పూర్తి చేయాలండి...

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : ప్రధానమైన ప్రశ్న. ఇక్కడ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామ్యమైన నెట్‌వర్క్ ఆరోగ్య మిత్ర, పిహెచ్‌సి ఆరోగ్యమిత్ర వారికి ఉద్యోగ భద్రత కల్పించవలసిన బాధ్యత మనకు ఉంది. ముఖ్యంగా, నెట్‌వర్క్ హాస్పటల్‌లో ఉన్న వారికి అపాయింట్‌మెంట్ లెటర్స్‌ని సదరు ఏజెన్సీ స్టార్ లైఫ్ ఇన్సూరెన్స్‌వారు ఇస్తున్నారు. ఈ పిహెచ్‌సిలలో ఉన్న ఆరోగ్య మిత్ర కార్యక్రమాలు గుణాత్మకంగా, సాంకేతికపరంగా ఉన్నతంగా ఉన్నా, ఈ కార్యక్రమాలు చేసే ఆరోగ్యమిత్ర వారికి జీతభత్యాలు తక్కువగా ఉన్నాయి.

ఉ.10.10

కాని, పి.హెచ్.సిలో ఉన్న ఆరోగ్యమిత్రకు మాత్రం ఉద్యోగ భద్రతలేదు. వారికి ఎటువంటి నియామకపు పత్రాలు లేవు. పి.హెచ్.లి ఆరోగ్యమిత్ర చేసే కార్యక్రమాలు గుణాత్మకం, సాంకేతికంగా ఉన్నతంగా ఉన్నప్పటికీ కూడా వారికి ఇచ్చే జీతభత్యాలు తక్కువగా ఉన్నాయి కాబట్టి వారి జీతాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే, గుణాత్మకం, సాంకేతికంగా ఉన్న విలువలను సమీక్షించడానికి అవసరమైన వ్యవస్థను ప్రభుత్వంలో ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది యదార్ధం కాదు. పి.హెచ్.సిలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రకు నియామకపు పత్రాలు ఇస్తున్నాం. జిల్లా, మండల సమాఖ్యల సహకారంతో పి.హెచ్.సిలలో, ఏరియా ఆసుపత్రులలో, జిల్లా ఆసుపత్రులలో ఆరోగ్యమిత్ర నియామకాలు ఒక ఒప్పందం ప్రకారం బీమా కంపెనీ ద్వారా జరుపుతూ సేవలు అందించడం జరుగుతోంది. అలాగే, నెట్ వర్కింగ్

ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్ర విషయంలో నోడల్ ఏజెన్సీ అయిన గోల్డెన్ ఎంటర్‌ప్రైజెస్‌తో బీమా కంపెనీ ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా నియామకం చేసుకుంటూ సేవలు అందచేయపడుతున్నాయి. అర్హతల విషయానికి వచ్చే సరికి, పి.హెచ్.సిలలో, ఏరియా ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్రకు సాంకేతిక అర్హతలు ఏమీ అక్కరలేదు. వీరు కేవలం ఆసుపత్రికి వచ్చే పేషంట్లను కో-ఆర్డినేట్ చేస్తే సరిపోతుంది. నెట్ వర్కింగ్ ఆసుపత్రులలో పనిచేసే ఆరోగ్యమిత్ర అర్హతల విషయానికి వచ్చే సరికి, వారికి ఇంటర్‌నెట్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఆన్‌లైన్‌లో మెడికల్ టెర్మినాలజీ తప్పనిసరిగా కావాలి. వీరిద్దరికి ఉద్యోగరీత్యా జీతాలలో వ్యత్యాసాలు ఉండడానికి కారణం.. నెట్‌వర్కింగ్ ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్రకు సాంకేతిక అర్హతతోపాటు, ప్రీ-ఆథరైజేషన్ బాధ్యత కూడా ఉంటుంది. పేషెంట్ ఆసుపత్రికి వచ్చిన వెంటనే కో-ఆర్డినేట్ చేయడం ద్వారా పేషెంట్ ఏ వ్యాధితో బాధ పడుతున్నాడో తెలుసుకొని ఆ వ్యాధికి సంబంధించిన విభాగంలో చేర్పించే బాధ్యత వీరి మీద ఉంటుంది. అదే పి.హెస్.సిలో అయితే ఆసుపత్రికి వచ్చిన పేషెంట్‌ను చూచి వారిని సంబంధిత ఏరియా ఆసుపత్రికి కాని, ప్రభుత్వ ఆసుపత్రికి గాని, నెట్ వర్కింగ్ అసుపత్రికి కాని పంపించే బాధ్యత వరకే ఉంటుంది. నెట్‌వర్కింగ్ ఆసుపత్రులలో పనిచేసే ఆరోగ్యమిత్రకు ఫ్రీ టెలిఫోన్ సదుపాయం కల్పించడం ద్వారా కో-ఆర్డినేట్ చేసుకునే బాధ్యతతోపాటు ఆరోగ్యశ్రీ ట్రస్టు బోర్డుతో, ఏరియా కో-ఆర్డినేటర్లతో అనుసంధానం కలిగి ఉంటారు. అలాగే, ఆరోగ్యశ్రీ క్యాంపులు కండక్ట్ చేసే ప్రాంతాలలో ఉండే గ్రామాలను తిరిగి గ్రామస్థులలో అవేర్‌నెస్ క్రియేట్‌చేసే బాధ్యతను కలిగివుంటారు. పి.హెచ్.సిలో ఉండే ఆరోగ్యమిత్ర పేషెంట్లను గైడ్ చేయడం వరకు మాత్రమే చేస్తారు. మెడికల్‌గా పేషెంట్‌ను ఏ విధంగా ట్రీట్ చేస్తున్నారనే బాధ్యత నెట్‌వర్కింగ్ ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్రకు ఉంటుంది. ఈ విధంగా విధులు, బాధ్యతలలో వ్యత్యాసాలు ఉన్నాయి కాబట్టి జీతాలలో కూడా వ్యత్యాసం ఉన్న మాట వాస్తవం.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మా జిల్లాలో ఆరోగ్యమిత్ర మీటింగు సందర్భంగా పి.హెచ్.సిలలో ఉండే ఆరోగ్యమిత్రకు నియామకపు పత్రాలు లేవని స్పష్టంగా చెప్పారు కాబట్టి దయచేసి ఒకసారి క్రాస్ చెక్ చేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, నేను రెవ్యూ చేసినంతవరకు పి.హెచ్.సి ఆరోగ్యమిత్రకు నియామకపు పత్రాలున్నాయి. అలాగే, నెట్ వర్కింగ్ ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్రకు కూడా నోడల్ ఏజెన్సీ అయిన గోల్డెన్ ఎంటర్‌ప్రైజెస్ ఇచ్చే నియామకపు పత్రాలున్నాయి. ఎక్కడైనా ఇవ్వకపోతే వారికి కూడా ఉద్యోగ భద్రతను కల్పిస్తూ నియామకపు పత్రాలను తప్పనిసరిగా ఇస్తాం. వారికి ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానిదని తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, చాలా కార్పోరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వం నుండి ఆరోగ్యశ్రీ తాలూకు బకాయిలు రావాలి కాబట్టి కొత్త పేషెంట్లను చేర్చుకోవడానికి నిరాకరిస్తున్నారు. బీమా కంపెనీ నుండి కాని, ప్రభుత్వం నుండి కాని కార్పోరేట్ ఆసుపత్రులకు బకాయిలను చెల్లించేటటువంటి సమాచారం ఏదైనా ఉంటే తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ అటువంటి సమాచారం లేనట్లయితే, ప్రతి నెలా ఎప్పటికప్పుడు ఎరియర్స్‌ను క్రియేట్ చేసే విధానాన్ని ప్రవేశపెడతారా? సమాధానం తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఆరోగ్యమిత్రకు పి.హెచ్.సిలలో, నెట్ వర్కింగ్ ఆసుపత్రులలో చాలా కీలకమైన బాధ్యత ఉంది. సమాధానంలో "పి.హెచ్.సి., నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఆరోగ్య మిత్రల పాత్ర, బాధ్యతలు గుణాత్మకంగా, సాంకేతిక పరంగా విభిన్నంగా ఉన్నందున ఒకే విధమైన పారితోషికం ఇవ్వడానికి వీలుకాదని" ఇచ్చిన వివరణ అర్థం కావడం లేదు. వాళ్లకు, వీళ్లకు జీతంలో వ్యత్యాసం ఉంది కాబట్టి సవరిస్తారా అని అడిగితే సమాధానం నేరుగా ఇవ్వకుండా వారి బాధ్యతలు గుణాత్మకంగా, సాంకేతిక పరంగా విభిన్నంగా ఉంటాయన్నారు. దీని మీద మరోసారి వివరణ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, వీరిద్దరికి జీతాలలో వ్యత్యాసం ఉన్న మాట వాస్తవమే. ఇచ్చిన సమాధానంలో తేడా ఏమీ లేదు. పి.హెచ్.సి., ఏరియా ఆసుపత్రులలో ఉండే ఆరోగ్యమిత్రకు సాంకేతిక పరంగా ఏ అర్హతలు అక్కరలేదు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను ఏ ఆసుపత్రికి, ఏ విభాగానికి పంపించాలనే విషయాన్ని మాత్రం చూస్తారు. అలాగే, సంబంధిత గ్రామాలలో ఆరోగ్యశ్రీ క్యాంపులు కండక్ట్ చేస్తే పేషెంట్లను ఆ క్యాంపులకు తీసుకువెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తారు. నెట్‌వర్కింగ్ ఆసుపత్రులలో పనిచేసే ఆరోగ్యమిత్రకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం, మెడికల్ టెర్మినాలజీ తప్పనిసరిగా కావాలి. వీరిద్దరి క్వాలిఫికేషన్లలో వ్యత్యాసం ఉంది. పేషెంట్లతోను, ఆసుపత్రుల యాజమాన్యంతోను కో-ఆర్డినేట్ చేసే బాధ్యత కూడా నెట్‌వర్కింగ్ అసుపత్రులలో పనిచేసే ఆరోగ్యమిత్రకు ఉంటుంది. ఈ విధంగా అర్హతలలోను, విధుల నిర్వహణలోను వ్యత్యాసం ఉంది కనుక జీతాలలో కూడా వ్యత్యాసం ఉంటుందని తెలియచేశాను. అలాగే, గవర్నమెంట్ సిస్టమ్‌లో ఏ ఒక్కరు కూడా పేమెంట్ కోసం ఎక్కడికీ వెళ్లనక్కర లేదు. ఆసుపత్రిలో చేరిన పేషెంట్ ఏ విధంగా అయితే క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ పొందుతున్నాడో అదే విధంగా కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పేమెంట్ కోసం ఆరోగ్యశ్రీ ట్రస్టు బోర్డుకు కాని, బీమా కంపెనీ వద్దకు కాని వెళ్లే అవసరం లేకుండానే బిల్లులలో ఎటువంటి లోపాలు లేకపోతే 45 రోజుల గ్రేస్ పీరియడ్ తరువాత ఫస్ట్ కం ఫస్ట్ బేసిస్‌లో నూటికి నూరు శాతం చెల్లింపులు యదాతథంగా జరుగుతున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులకు ఎటువంటి బకాయిలు లేవని గౌరవ సభ్యులు వీరభద్రరావు గారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

<u>ఏనేటికోండ్ వర్గం వారికి ఎస్టీ ధృవీకరణ పత్రాలు</u>

ప్రశ్న నెం. 42 (3672)

శ్రీ గొర్లె హరిబాబు నాయుడు (శ్రీకాకుళం) ;

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, గ్రామీణ, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) షెడ్యూలు తెగల జాబితాలో చేర్చిన ఏనేటికోండ కులానికి చెందిన ప్రజలు శ్రీకాకుళం జిల్లాలోని కోటబొమ్మాళి, టెక్కలి, సారవకోట, పాతపట్నం, మిల్లియపుట్టి, పాలకొండ, భామిని, జలుమూరు, వీరఘట్టం మండలాలలో నివసిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) గత మూడు లేదా నాలుగు సంవత్సరాలుగా వారికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడాన్ని సంబంధిత అధికారులు ఆపివేసిన విషయం, తత్ఫలితంగా విద్యార్థులు విద్యను అభ్యసించడంలో సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఈ) వారికి ఎస్టీ ధృవపత్రాలను ఎప్పటిలోగా జారీ చేయడమవుతుంది?

గిరిజన సంక్షేమ, గ్రామీణ, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు) ః

అ నుండి ఈ వరకు) ః ఈ విషయమై 2007లో టిసిఆర్ మరియు టిఐ నిర్వహించిన సవివరమైన అధ్యయనం ఆధారంగా, శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఉన్న 'యేనేటికోండ్ కులానికి ' చెందిన ప్రజలు యేనేటికోండ్ (ఎస్టీ) కులానికి ఎంత మాత్రం చెందిన వారు కారని విస్పష్టంగా నిరూపణ అయింది. తత్ఫలితంగా, వారికి ఎస్టీ ధృవపత్రాలను జారీచేయడం లేదు.

శ్రీ గొర్లె హరిబాబు నాయుడు ః అధ్యక్షా, యేనేటికోండ్ కులస్థులకు 2006 వ సంవత్సరం నుండి అప్పటి జిల్లా కలెక్టరు సిఫారసు మేరకు "ఎస్టీ" కుల ధృవీకరణ పత్రాల జారీ నిలిపివేయబడ్డాయి. వీరు చాలా నిరుపేదలు. కూలి పని, గొడ్డలి పని, రాళ్ల పని, చీపుర్లు తయారుచేసే పనిని, ఇంకా కాయకష్టం చేసుకొంటూ జిల్లాలో అతి దయనీయమైన స్థితిలో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే యేనేటికోండ్ కులానికి చెందిన వీరి బంధువులు విజయనగరం జిల్లా పార్వతీపురం డివిజన్‌లో కూడా ఉన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న వాళ్లకు ఎస్టీ సర్టిఫికేట్లు ఇస్తున్నారు. మా జిల్లాలోని 9 మండలాలలో ఉన్న వారికి మాత్రమే ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు నాలుగు సంవత్సరాల నుండి ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల తాలూకు భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. వీరి గురించి సమగ్రమైన అధ్యయనం చేశామన్న మంత్రి గారి సమాధానంతో నేను విభేదిస్తున్నాను. ఇది ఎంత మాత్రం సమగ్రమైన అధ్యయనం కాదు. యేనేటికోండ్ కులస్థుల నివాస ప్రాంతాలకు వెళ్లి వాళ్ల జీవన పరిస్థితులను, వాళ్ల బంధువుల తాలూకు, గోత్రాల తాలూకు చరిత్రను తెలుసుకోవడం ద్వారా రీ-ఎగ్జామిన్ చేయమని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా, సమగ్రమైన తదుపరి అధ్యయనం పూర్తయ్యే లోపు చదువుకునే విద్యార్థుల వరకైనా చదువు నిమిత్తం వీరికి 'ఎస్టీ' కుల సర్టిఫికేట్లు ఇచ్చి విద్యా సంవత్సరం వేస్ట్ కాకుండా మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :అధ్యక్షా, బెంతూరు జాతికి చెందిన విద్యార్థినీ విద్యార్థులను గతంలో ఎస్టీలుగా గుర్తిస్తూ సర్టిఫికేట్లను ఇవ్వడం జరిగింది కానీ, ప్రస్తుతం వాటిని నిలిపివేయడం జరిగిందని మాతో చెప్పడం జరిగింది. అంటే మొదట వారిని ట్రైబల్స్‌గా గుర్తించి తరువాత ఆపివేయడం జరిగింది. మీ ద్వారా మంత్రిగారిని ఆ బెంతూరు జాతికి సంబంధించి కూడా ప్రత్యేక సర్వే చేయించి గతంలో ఆపివేసిన దానిని పునరుద్ధరించడానికి ఏవైనా అవకాశాలుంటే పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయమై నేను మంత్రిగారికి రిప్రజెంట్ చేయడం జరిగింది.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గిరిజన తెగలకు కులధృవీకరణ పత్రాలను జారీ చేసేటువంటి ప్రక్రియ చట్టబద్ధంగా, రాజ్యాంగపరంగా జరుగుతున్నటువంటి కార్యక్రమం. కులధృవీకరణ పత్రాలను ఇచ్చేటువంటి కార్యక్రమంలో 1950,1956,1976,2003 సంవత్సరాలలో రాజ్యాంగపరంగా వచ్చినటువంటి ధృవీకరణ కులాలు 35 ఉన్నాయి. యేనేటికోండ్ అనేటువంటి కులానికి సంబంధించినటువంటివి ఆచార వ్యవహారాలకు దగ్గరగా లేవు అనేటువంటి సైంటిఫిక్ రిపోర్టు ఆధారంగా ఈ కులానికి కులధృవీకరణను సర్టిఫికేట్లను ఈ గిరిజన తెగకు ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని నిలుపదల చేయడం జరిగింది. మామూలుగా ఈ ధృవీకరణకు సంబంధించిన వెరిఫికేషన్‌ను ఎప్పుడూ డిపార్టుమెంట్ పరంగా సుమోటోగా గానీ, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఎంసెట్ అడ్మిషన్లు జరిగేటప్పుడు కాస్ట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ చెయ్యడం జరుగుతుంది. అప్పటివరకు ఇస్తున్నమాట వాస్తవం. కానీ వెరిఫికేషన్‌లో బోగస్ అని తెలిసిన తరువాత 2005-07 వరకు సర్టిఫికేట్ ఇష్యూ చేయడానికి కాంపిటేటివ్ అథారిటీ అయిన **TCR & TI** వారు ధృవీకరిస్తారు. వారు ఆంత్రోపాలజీ శాఖ వారితో సమగ్రమైన పరిశీలన చేయించి, సర్వే చేయించి అన్ని రకాల రిపోర్టులు వచ్చిన తరువాత జిల్లా కలెక్టరుగారికి తగిన విధంగా ఆదేశించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు, పేదరికం ఉండవచ్చు, నిజమైన అవసరాలు ఉండవచ్చు, పేదరిక నిర్మూలనకు మనమేదైనా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది గానీ అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కులధృవీకరణ అనేటువంటిది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి తమద్వారా గౌరవ సభ్యులకు వివరణాత్మకమైన సర్వే రిపోర్టులను అందచేయడం జరుగుతుంది. ఈ రోజు వచ్చిన ప్రశ్న ఏనేటి కోండ్ కులానికి సంబంధించినంతవరకు నా వద్ద సమాచారమున్నది అధ్యక్షా, బెంతూరు (బెంతోరియా) జాతికి సంబంధించి ప్రశ్న వచ్చినప్పుడు తప్పకుండా తగు సమాచారమందిస్తాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ఆ రిపోర్టు కాపీ మాకు కూడా ఒకటి పంపించవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ పి. బాలరాజు : తప్పకుండా పంపిస్తాము.

శ్రీ గొర్లె హరిబాబునాయుడు : అధ్యక్షా, వారిని ఎస్టీ కులం నుండి తప్పించారు, ఇప్పుడు వారిని ఏ కులంలో చేర్చారు, ఫార్వర్డ్‌లోనా మరెందులో చేర్చారు. వారి పరిస్థితి ఆదిమానవులకంటే అధ్వాన్నంగా ఉందిసార్. వాళ్లకు కప్పుకోవడానికి ఒంటిమీద బట్టలు కూడా లేవుసార్. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. అసలు సర్వేచేయడానికి ఎవరు వెళ్లారు? ఆ వివరాలు తెలియచేయండిసార్.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, ప్రభుత్వ పరంగా, రాజ్యాంగ పరంగా ఏర్పాటు చేసినటువంటి గిరిజన సాంస్కృతిక విభాగానికి ట్రైబల్ వెల్ఫేర్ కమీషనరు పూర్తి అధికారాలు కలిగి ఉంటారు. ఆంత్రోపాలజీ విభాగానికి చెందిన యూనివర్శిటీ ప్రొఫెసర్లుకూడా సర్వే చేయడం జరిగింది. వారు అక్కడ యేనేటి కులానికి, గోండుకు సంబంధించి ఆచార వ్యవహారాలను, భాషా పరమైన పద్ధతులను ఇతరమైన విషయాలలో ఎక్కడా సంబంధ బాంధవ్యాలు లేవని రిపోర్టులో చెప్పడం జరిగింది. సభ్యులు చెప్పన మిగతా విషయాలను కూడా పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ : సార్ అసలు వాళ్లు ఓసీలా, ఎస్సీలా, బీసీలా? ఏ వర్గానికి చెందినవారు? ఏ క్యాటగిరీలో ఉన్నారు?

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, వాళ్లు ఏ కేటగిరీలో ఉన్నారనే విషయాన్ని ఇక్కడ నిర్ధారణ చెయ్యలేదు. రాజ్యాంగ పరంగా ......

(శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ, శ్రీ గొర్లె హరిబాబునాయుడు, శ్రీ ఎం.వి.ఎస్. శర్మ తదితరులవైపు నుండి అంతరాయం)

ఇప్పటివరకు వారు గిరిజన కులధృవీకరణ పత్రాలను తీసుకోవడం జరిగింది. అయితే సర్వేలో గిరిజన క్యాటగిరీకి చెందినవారు కాదు అనేది మాత్రం నిర్ధారణ కావడం జరిగింది.

MR. CHAIMAN: So they are in non-reservation category...

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : సార్, అసలు ఒక కులం ఎస్సీ, ఎస్టీ అవునా కాదా అనేది రాష్ట్ర ప్రభుత్వం ఎలా నిర్ధారణ చేస్తుంది?

శ్రీ పి. బాలరాజు : దీనికి అనేక రకాల పద్ధతుల ఉన్నాయి సార్. సర్వే రిపోర్టును క్యాబినెట్ అంగీకారంతో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలి. నిజానికి ఒక కులాన్ని ధృవీకరించాలంటే కేంద్రప్రభుత్వం నుంచే రావాలి. రిపోర్టు మాత్రం పంపించి మన స్థాయివరకు నిర్ధారణ చేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

MR. CHAIRMAN : (addressing Sri P. Balaraju) Kindly re-examine the issue and come back to the House.

శ్రీ పి. బాలరాజు : తప్పకుండా సార్.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినదేమంటే కోండ్ అనేటువంటిది షెడ్యూల్డ్ లిస్ట్‌లో ఉన్నటువంటి ఒక ట్రైబల్ కమ్యూనిటీ. ఆ కమ్యూనిటీని దృష్టిలో పెట్టుకొని యేనేటి కోండ్‌కు కూడా సర్టిఫికేట్లు ఇవ్వడం కొంతకాలంగా జరిగింది. సబ్‌సీక్వెంట్‌గా కంప్లైంట్ వస్తే, వెరిఫై చేస్తే, కోండ్‌తో వీళ్లకి సంబంధం లేదు అనేది ట్రైబల్ రీసెర్చ్ సెంటర్ ఎస్టాబ్లిష్ చేసింది. అప్పుడు కోండ్‌కి ఇచ్చినటువంటి ఫెసిలిటీ వీళ్లు పొందకూడదు అనే డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించి జాబితాలో చేర్చడం, తీసివేయడం అనే విషయం రాష్ట్రప్రభుత్వ పరిధిలోనిది కాదు. కానీ దురదృష్టమేమిటంటే, ఇంకా కొన్ని కమ్యూనిటీలు అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉన్నవి. రాష్ట్రంలో ఇంకా మిగిలి పోయాయి. ఇవి ట్రైబల్ వర్గానికి చెందకపోతే, ఆటోమాటిక్‌గా ఫార్వర్డ్ కాస్ట్‌కి చెందుతాయి. అటువంటి రికమండేషన్లు ఏమైనా ఉంటే వాటిని బిసి కమీషన్‌కు పెట్టుకొన్న తరువాత అవి రాష్ట్ర ప్రభుత్వం చెయ్యాల్సిన పరిధిలోకి వస్తాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించినవి కేంద్రప్రభుత్వ పరిధిలోకి వస్తాయి. మినిస్టరు గారు చెప్పినదాని ప్రకారం, గౌరవ

సభ్యులకు నా తరఫున మనవి ఏమిటంటే మళ్లీ యేనేటి కోండ్‌ను కూడా ట్రైబల్ కమ్యూనిటీ కింద గుర్తించడానికి ఒక ప్రయత్నం జరగాలి. అది కేంద్రప్రభుత్వానికి వెళ్లవలసి ఉంటుంది. వాటిని సంబంధిత కమ్యూనిటీలు, సంఘాలు కృషి చేస్తే తప్ప శాశ్వత పరిష్కారం కాదు. ఇలాంటివి మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. కొన్ని కమ్యూనిటీలు ఫార్వర్డ్ అని చెప్పడానికి మనం భయపడతాము, ఎందుకంటే వాళ్ల పరిస్థితి అంత దయనీయమైనదిగా ఉంది. సభ్యులు చెప్పిన దానితో నేను అంగీకరిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ పాయింటేమిటంటే ఫార్వర్డా, బ్యాక్‌వర్డా కాదు, వాళ్లు ఏ క్యాటగిరీలో ఉన్నారు? రిజర్వేషన్ వర్తిస్తుందా, లేదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : రిజర్వేషన్ లేదు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 112 బిసీ కమ్యూనిటీ లిస్టులో లేనప్పుడు, అది ఫార్వర్డ్ కమ్యూనిటీకి చెందుతుంది. ఇందులో పెద్దగా క్లారిఫికేషన్ అవసరం లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : తండ్రికి కుల ధృవీకరణ సర్టిఫికేట్ ఉన్నప్పుడు బిడ్డకు కంటిన్యూ చెయ్యవచ్చు కదా సార్. అదికూడా ఆపేస్తున్నారు. దయచేసి ఈ విషయాన్ని కేంద్రానికి రికమండ్ చెయ్యండిసార్. అధ్యయనానికి ఒక కమిటీని వేయండి. వాళ్లకి తగిన న్యాయం చెయ్యండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: The Minister said, he would re-examine and come back....

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పన విషయంపై అధ్యయనం చెయ్యడానికి ఎటువంటి అభ్యంతరం లేదుసార్.

**<u>DEVELOPMENT OF VETERINARY UNIVERSITY AT TIRUPATHI TOWN</u>**

Q. No. 43 (3657)

SRI GUNDUMALA THIPPE SWAMY (ASSEMBLY), SRI PATIL VENUGOPAL REDDY (ASSEMBLY);

Will the Minister for Animal Husbandry, Dairy Development, Fisheries and Veterinary University be pleased to state:

a) the quantum of funds released for the development and maintenance of Veterinary University in Tirupati Town;
b) whether it is a fact that these funds have been embezzled to a large extent;
c) if so, the action taken in this regard; and
d) the measures being taken for the effective functioning of the said University?

MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT, FISHERIES AND VETERINARY UNIVERSITY (SRI K. PARTHA SARATHI):

a) The quantum of funds released are as follows:

| Year | Rs. in Crores |
|---|---|
| 2006-07 | 36.42 |
| 2007-08 | 47.00 |
| 2008-09 | 53.82 |
| 2009-10 | 48.25 |

b) No, Sir.
c) Does not arise;
d) Sri Venkateswara Veterinary University, Tirupati is functioning effectively under the guidance of Board of Management constituted under the Act 18 of 2005.

ఉ. 10.30

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రప్రథమంగా రాష్ట్రంలో వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చేశారు. అప్పటినుంచి మంత్రిగారు చెప్పిన మేరకు సదుద్దేశ్యంతో సుమారు రూ.186 కోట్లను నాలుగు సంవత్సరాల పాటు ఇచ్చారు. అక్కడ జరిగిందేమిటంటే మొట్ట మొదట వైస్ ఛాన్సలర్‌గా ఒక IAS ఆఫీసర్‌ను వేశారు. అక్కడ ఆయన బాగా పనిచేశారని ఒక రికార్డు ఉంది. తరువాత వచ్చిన వైస్ ఛాన్సలర్లు అందరూ దుర్వినియోగానికి పాల్పడినారు. అందుకోసమే అక్కడ అర్థాంతరంగా విసి రాజీనామా చేశారు. ఆయన మీద ఎంక్వైరీ చేసి, కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వ ధనం దుర్వినియోగమైతే, అతనిపైన క్రిమినల్ కేస్ పెట్టాలి. రెండవది, ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్‌ని నియమించారు. అందులో భాగంగా, రాష్ట్ర కేంద్రీయ వికాస్ యోజన క్రింద నాబార్డు నుంచి దాదాపు పదిహేను కోట్ల రూపాయల నిధులు వచ్చాయి. దీనితో కాలేజీలకు సంబంధించిన ఎక్విప్‌మెంట్, మెటీరియలు, మొదలైన వస్తువులను కొనడానికి ఈ నిధులను ఉపయోగించారు. ఇందులో మెటీరియల్ కొనకుండా ఉన్నటువంటి వాటికే పెయింట్లు వేసి, క్రొత్తగా బిల్లులు సృష్టించి ఈ డబ్బుని కాజేసే పని ఇప్పుడున్నటువంటి ఇన్‌ఛార్జ్ విసి కొనసాగిస్తున్నారు. అధ్యక్షా, ఇంతకుముందు ఉన్న వైస్ చాన్సలర్ రాజీనామా చేసి వెళ్ళారు, దుర్వినియోగమైన ఆ నిధులను రికవరీ చేసి, అతని మీద క్రిమినల్ కేసు పెట్టాలి. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న ప్రస్తుత ఇన్‌ఛార్జ్ విసి మీద కూడా ఎంక్వైరీ చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, శాన్‌క్షన్ చేసిన బడ్జెట్‌లో కొంత శాతం జీతాలకు వెడుతుంది. ఇది క్రొత్త యూనివర్శిటీ కావున క్రొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి ఎక్కువ నిధులను వినియోగించడం జరిగింది. ఆర్‌కెవిపై కింద సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చిన నిధులను పరిశోధనల నిమిత్తం, కొన్ని లేబొరెటరీల మెయిన్‌టెనెన్స్ కొరకు కేటాయించడం జరిగింది. ఏది ఏమైనా, ఇటీవల కాలంలో యూనివర్శిటీకి సంబంధించి వచ్చిన ఆరోపణలు వాస్తవమే. వీటిని దృష్టిలో ఉంచుకుని, వచ్చిన ఆరోపణలమీద ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఎంక్వైరీ చేయిస్తాము. మా శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ స్థాయి అధికారిని ఎంక్వైరీ ఆఫీసరుగా వేయడం జరిగింది. స్పెషల్ సెక్రటరీ, యానిమల్ హజ్బెండరీ డైరెక్టర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆల్‌రెడీ ఎంక్వైరీ జరుగుతోంది. ఇప్పుడున్న వైస్ ఛాన్సలర్ ఒక నెలరోజుల పాటు సెలవు పెట్టారు.

తరువాత ఆ సెలవుని మరో మూడు నెలల వరకు పొడిగించి, రాజీనామా సమర్పించారని తెలిసింది. దీనిమీద ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత చట్టప్రకారం ఎటువంటి చర్యలు తీసుకోవచ్చో, ఆ చర్యలన్నీ తీసుకుంటాము.

## జి.హెచ్.ఎం.సి. డ్రైనేజి వ్యవస్థ

ప్రశ్న నెం. 44 (3500)

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రేటర్ హైదరాబాదులోని మురుగుపారుదల వ్యవస్థ, పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా లేనందున, ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, జనాభాకు అనుగుణంగా తగిన మురుగు పారుదల వ్యవస్థను కల్పించేందుకు ఏదేని కార్యాచరణ ప్రణాళిక వున్నదా;

ఇ) దానిని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం. రామనారాయణ రెడ్డి) ః

అ) అవునండీ.
ప్రస్తుతం, నగరంలోని 80 శాతం ముఖ్యమైన ప్రాంతాలు, 20 శాతం చుట్టుప్రక్కల ప్రాంతాలకు మురుగునీటి పారుదల వ్యవస్థ వున్నది.

ఆ) అవునండీ.
గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ప్రాంతమంతటికీ వర్తించే నగరంలోని ముఖ్యమైన ప్రాంతంలోని 6 జోనులలో, చుట్టుప్రక్కల గల 12 మునిసిపాలిటీలలో రూ.3000 కోట్ల మొత్తం వ్యయంతో మురుగునీటి పారుదల బృహత్ ప్రణాళికను రూపొందించడమయింది.

ఇ) నగరంలోని ముఖ్యమైన ప్రాంతానికి చెందిన 1వ జోను, 2వ జోనులలోను, శేరిలింగంపల్లి మునిసిపలు సర్కిల్‌లోను మురుగునీటి పారుదల బృహత్ ప్రణాళిక అమలు పని పురోగతిలో వుంది. ఈ పనులను 2011, డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది. రాజేంద్రనగర్‌లో బృహత్ ప్రణాళిక టెండరు దశలో వుంది. మిగిలిన ప్రాంతాలలోని బృహత్ ప్రణాళిక ప్రతిపాదనలను జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద మంజూరు కోసం కేంద్రప్రభుత్వానికి సమర్పించడమయింది.

(సప్లిమెంటరీలు లేవు)

<u>రైతు సంఘాల ఏర్పాటు</u>

ప్రశ్న నెం. 45 (3706)

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి), కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రైతు సంఘాలు ఏర్పాటు కానున్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, అట్టి సంఘాలుగా ఏర్పడడానికి గల ప్రమాణాలు, షరతులు ఏమిటి;
ఇ) అట్టి సంఘాల ద్వారా రైతులకు ప్రయోజనాలు సమకూర్చడం జరుగుతుందా?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి) ః

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గిడుగు రుద్రరాజు ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది సన్నకారు, చిన్నకారు రైతులున్నారు. వాళ్ళందరినీ ఒక ఆర్గనైజ్డ్ సెక్టారు క్రిందకు తీసుకువచ్చి, వాళ్ళకి టెక్నికల్ అసిస్టెన్స్, లోన్లు, లేకపోతే ఫైనాన్షియల్ అసిస్టెన్స్, క్రిమి సంహారక మందుల గురించి, ఎరువులు మొదలైన వాటి ని ఇవ్వడానికి ప్రభుత్వం రైతులకు సంబంధించిన సొసైటీలను వేటినైనా ఏర్పాటు చేస్తుందా? గతంలో రాష్ట్ర ప్రభుత్వం కలెక్టివ్ ఫార్మింగ్ అనే దానిమీద దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఒక నిర్ణయం తీసుకున్నారని అప్పట్లో మనమంతా చదవడం జరిగింది. అదేవిధంగా, శ్రీ స్వామినాధన్ వంటి ఎక్స్‌పర్ట్స్‌ని పిలిపించి దానిమీద మాట్లాడారని చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటోందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః- అధ్యక్షా, గౌరవ సభ్యులడిగినట్లుగా ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 63 వేల రైతు మిత్ర గ్రూపులు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. రైతులకి సంబంధించి బ్యాంకుల ద్వారా నేరుగా అప్పులు ఇప్పించడం, మెకనైజేషన్‌లో ప్రయారిటీ, బిగ్ మిషనరీస్ ఇప్పించే కార్యక్రమం కొనసాగుతోంది. 63 వేల గ్రూపులలో 13,600 గ్రూపులకు బ్యాంకు నుంచి నేరుగా అప్పు సౌకర్యం ఇప్పించడం జరిగింది. అదేవిధంగా, కౌలు రైతులకి సంబంధించి 60,000 జాయింట్ లైబిలిటీ గ్రూపులను కూడా ఏర్పాటు చేశాము. అందులో 9,700 గ్రూపులకు టెనెంట్ ఫార్మర్ గ్రూపులకు అప్పులు కూడా ఇప్పించాము. వారు చెప్పినట్లు సాంకేతిక పరమైనటువంటి మిగిలిన అన్ని వివరాలు లేకపోతే, ఫలాలు వాళ్ళకు అందాలంటే పెద్దలు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జూన్ 29వ తేదీన ప్రొఫెసర్ స్వామినాధన్ గారిని, ఈ దేశంలో వ్యవసాయంలోని నిష్ణాతులందరినీ పిలిచి జూబ్లీ హాల్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి జిల్లాకు 1,2 గ్రామాలను తీసుకుని, మనం కలెక్టివ్ ఫార్మింగ్‌గా అంటే ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని

వ్యవసాయం, హార్టి కల్చర్ , యానిమల్ హజ్బెండరీ, మార్కెటింగ్, ప్రాసెసింగ్, మెకనైజేషన్, ఇన్‌పుట్స్ మొదలైన వాటికి సంబంధించినవన్నీ చెయ్యాలనేటటువంటి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పటికే 9 అప్లికేషన్లు వచ్చాయి. ఇవి పంచాయతీ రిజల్యూషన్స్ ద్వారా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. రైతులు తమ భూమి మీద హక్కు కోల్పోతామేమోనని వారు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రాజకీయ పక్షాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. వాటినన్నింటిని పరిశీలించి సరైనటువంటి సమయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

MR. CHAIRMAN : As the Hon'ble Minister for Law is in the Lower House (Assembly), I will take-up the Q. No. 46 (3753) at a later date.

Q. N0. 47 (3685) put forth by Sri K.R. Amos and others is postponed at their request.

Regarding Question No. 48 (3605), I would like to inform that originally this is pertained to Energy Department, but since it was sent to Revenue Department, there is some delay in getting the reply from the former. Therefore, it is postponed.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, క్రిందటి సమావేశాలలో పోస్ట్ పోన్ అయిన ప్రశ్నలు మళ్లీ సేమ్ సెషన్‌లో రాలేదు. ఈసారి ఇదే సమావేశాలలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : I will take care of your request. I will direct the concerned officials to take immediate action in the matter.

<u>బీడీ కార్మికులకు ఆర్థిక తోడ్పాటు</u>

ప్రశ్న నెం. 49 (3518)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) ;

గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని బీడీ కార్మికులు సంఖ్య ఎంత;
ఆ) వారి సంక్షేమ అభ్యున్నతి కోసం ఆర్థిక మద్దతును అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ (శ్రీ రామిరెడ్డి వెంకట రెడ్డి) :

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4,58,040 మంది నమోదైన బీడీ కార్మికులు ఉన్నారు.
ఆ) బీడీ కార్మికులకు సవరించిన ఏకీకృత గృహ నిర్మాణ పథకం (ఆర్ఐహెచ్ఎస్), గ్రూపు ఇన్సూరెన్సు పథకం, వైద్య సహాయ పథకం, స్కాలర్‌షిప్ పథకం, ప్రసూతి ప్రయోజన పథకం క్రింద ఆర్థిక

మద్దతును మరియు కళ్ళద్దాల కొనుగోలుకు, అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని విస్తరించడమయింది.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ మూడు జిల్లాలను ఎంచుకుంటేనే, దాదాపు ఆరు లక్షల మంది వరకూ బీడీ కార్మికులు ఉన్నారు. రాష్ట్రం మొత్తం మీద 12 లక్షల మంది బీడీ కార్మికులున్నటువంటి ఈ రాష్ట్రంలో ఇప్పుడు మంత్రిగారు 4,58,040 మంది ఉన్నారని చెప్పడమనేది కొంచెం బాధగా ఉంది. అది సత్య దూరం. వారికి అధికారులు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఫీడ్ చేశారని నేను భావిస్తున్నాను. మంత్రిగారు చెప్పిన గృహ నిర్మాణ పథకం, వైద్య సహాయం, గ్రూప్ ఇన్సూరెన్సు ఏదీ కూడా కార్మికులకు ఐడెంటిటీ కార్డులు లేకుండా అమలు జరిగేటటువంటి పరిస్థితి లేదు. కావున కనీసం లక్షా ఇరవై వేలు, లక్షా ముప్పై వేల మంది కంటే ఎక్కువ మందికి ఐడెంటిటీ కార్డులు లేవు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ఎన్యూమరేట్ చేసి కనీసం ప్రతి బీడీ కార్మికుడికి ఒక ఐడెంటిటీ కార్డును ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా? ఇందుకు అధికారులకు ఏమైనా ఉత్తర్వులు ఇస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ ఆర్ వెంకట రెడ్డి : అధ్యక్షా, కొంతమంది కార్మికులు ఇంళ్లల్లోనే ఉండి బీడీ చుట్టుకుంటూ ఉంటారు. మీరు అన్న ప్రకారం 9 లక్షల వరకు వీరు ఉంటారు. రిజిస్టర్ట్ అయిన వారు మాత్రం 4,50,000 మంది ఉంటారు. నిజామాబాద్ జిల్లాలో 1,74,611 మంది, కరీంనగర్ జిల్లాలో 1,41,089 మంది , వరంగల్ జిల్లాలో 20,600 మంది , కర్నూలు జిల్లాలో 6241 మంది, కడప జిల్లాలో 1120 మంది, అనంతపూర్‌లో 1090 మంది, ఇప్పటివరకు మొత్తం 4 ,72 ,531 మంది ఉన్నారు .

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, మంత్రిగారే క్లియర్‌గా చెప్పారు. వారు ఇచ్చిన దాంట్లోనే 3,40,000 వచ్చింది. కడప జిల్లాలోని కమలాపురంలోనే 15 వేల మంది ఉన్నారు . వారు చాలా తక్కువగా చెప్పారు . నేను ఆ డిస్‌ప్యూట్‌లోకి వెళ్లను . ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో ఎంతమంది ఉన్నారో నేను చెప్పగలను. మనం 2010 లో ఉన్నాకూడా, దాదాపు 60 సంవత్సరాల నుండి బీడీ కార్మికులకు లేబర్ వెల్ఫేర్ చట్టం క్రింద ఎటువంటి వసతులు అందలేదు. వాటిని అమలుచేయడానికి ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : కొంతమంది బీడీ కార్మికులు ఇండ్లలోనే ఉండి పని చేసుకుంటున్నారు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు బీడీకార్మికులను హోం వర్కర్లుగా గుర్తించడం జరిగింది .

శ్రీ ఆర్ . వెంకట రెడ్డి : అధ్యక్షా, సర్వే చేస్తున్నాము . ఫ్రెష్‌గా సర్వే చేయించి, ఈ రాష్ట్రంలో ఉన్న బీడీ కార్మికుల సంక్షేమానికి కావలసిన చర్యలు ఈ ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) : అధ్యక్షా, 5, 6 సంవత్సరాల క్రిందట బీడీ కార్మికులకు కేంద్రప్రభుత్వం ద్వారా ఇండ్లు కట్టుకోడానికి శాంక్షన్ ఇచ్చారు. ఇందిరమ్మ పథకం వచ్చిన తరువాత ఇండ్లు శాంక్షన్ అయినవారికి ఇందిరమ్మ పథకంలో లేవని కట్టుకోలేదు. ఈవిధంగా చాలామంది మా జిల్లాలో ఇబ్బంది పడుతున్నారు. అందువలన మీద్వారా మంత్రిగారికి మనవిచేసేది, శాంక్షన్ అయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం గానీ లేక పాతదాంట్లో నయినా ఇప్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఎంత మంది ఉన్నారు అనే విషయం పక్కనబెడితే బీడీ కార్మికులకు ఇండ్లు ఇందిరమ్మ పథకం ద్వారా ఇవ్వడం కరక్టుగా ఉంటుంది. ఎందుకంటే డబ్బులు ఎక్కువగా రావడంతో పాటు, సబ్సిడీ ఉంటుంది . నిజామాబాద్‌లో ఇది చాలా పెండింగ్ ఉంది. ఇఎస్ ఐ హాస్పిటల్‌ను ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ఉన్న పరికరాలను కూడా కరీంనగర్‌లోని వేరే హాస్పిటల్‌కు పంపారు . ఉన్న హాస్పిటల్ ఖాళీ అయింది . మంత్రిగారు ఆ హాస్పిటల్‌ను పునరుద్ధరింపజేయాలని కోరుతున్నాను .

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, బీడి కార్మికులు కేవలం కర్నూలు, ఆదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనే సుమారు 7 నుండి 8 లక్షల మంది ఉన్నారు. మంత్రిగారిని కోరేది జీరో బీడీ అనగా హర్డీబీడీ అని కూడా అంటారు. దీనిని రెగ్యులరైజ్ చేసే పద్ధతి ఉందా? ఇల్లీగల్‌గా తయారుచేసే వారిపైన ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? గతంలో డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఉన్నపుడు బీడీకట్టల మీద పుర్రెగుర్తు ఉండేది . దానికి సంబంధించి, ఇపుడున్న సింబల్‌కు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : అధ్యక్షా, బీడీ కార్మికులకు కేంద్రప్రభుత్వం ప్రత్యేకమైన లోగో 2003 వరకు ఇచ్చింది. గృహాలకు సంబంధించి 2004-05 లో 9966 ఇచ్చాము. 2005-10 వరకు 40,257 ఇచ్చాము. దీనికి భారత ప్రభుత్వం రు . 163 కోట్ల 320 లక్షలు గ్రాంటుగా ఇచ్చింది . అందునుండి రు . 122 కోట్ల 76 లక్షలు ఇప్పటి వరకు ఇవ్వడం జరిగింది . పుర్రెగుర్తుకు సంబంధించిన సమాధానం కావాలంటే అది మన పరిధిలో లేదు. ఎలక్షన్స్ సందర్భంగా అది రావడం జరిగింది. అనేక సందర్భాలలో కీర్తిశేషులు డా. వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు పుర్రెగుర్తు తీసివేయవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. ఇఎస్ ఐ కి సంబంధించి తప్పకుండా చర్యలు తీసుకుంటాము . అవసరమైతే నేను పర్సనల్‌గా నిజామాబాద్ వచ్చి అక్కడ ఎటువంటి సౌకర్యాలున్నాయో తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను . మా డిపార్ట్‌మెంట్‌తో పాటు, జిల్లా కలక్టర్లకు ఆదేశాలు ఇచ్చి బీడీ కార్మికుల లెక్కలు తీసిన తరువాత మిగతా వివరాలు మీకు తప్పకుండా చెబుతాను .

## <u>కొల్లేరు సరస్సు దురాక్రమణ</u>

ప్రశ్న నెం. 50 (3587)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, విటపు బాల సుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ పశ్చిమ గోదావరి జిల్లా, కొల్లేరు సరస్సులోని చేపల చెరువులను ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనా;
ఆ యజమానులు ధ్వంసమయిన చెరువులను యుద్ధ ప్రాతిపదికన తిరిగి నిర్మిస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ;
ఇ అయితే, ఆక్రమణల నుండి చెరువులను రక్షించేందుకు ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖమంత్రి (శ్రీ పి . రామచంద్రా రెడ్డి):

అ అవునండీ .
ఆ లేదండీ. అయితే, అభయారణ్యం ప్రాంతంలో చేపల పెంపకం కోసం కట్టలు కట్టడానికి యజమానులు అప్పుడప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారు.
ఇ 2006-07 నుండి ఈరోజు వరకు చేపల పెంపకం కోసం అక్రమంగా కట్టలు కట్టడంపై ఈ శాఖ 114 కేసులను నమోదు చేసింది.

శ్రీ దాచూరి రామిరెడ్డి ః అధ్యక్షా, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొల్లేరు ఆక్రమణదారులు ఎవరు వొత్తిడి తెచ్చినా లెక్కపెట్టకుండా చాలావరకు ఆక్రమణలు తొలగించారు . ఇప్పుడు మళ్లీ నెలరోజుల నాడు పేపర్లో చూశాను. క్రేన్లతో చెరువులు పునర్నిర్మిస్తున్నారు. మీరు సింపుల్‌గా కేసులు పెడతామని అన్నారు . కేసుల దారిన కేసులు నడుస్తుంటాయి. చెరువులలో చేపలు వేస్తూనే ఉంటారు . కట్టలు తొలగించడానికి చర్యలు తీసుకుంటారా ? ఎన్ని చెరువులు పునరుద్ధరించారు ?

శ్రీ పి . రామచంద్రా రెడ్డి ః అధ్యక్షా, కొల్లేరు సరస్సు పది కాంటూరులలో ఉంది . ఐదవ కాంటూరు లోపల ప్రైవేటుభూములు 14861 . 37 ఎకరాలు ఉన్నాయి . వాటిలో అప్పుడప్పుడు రైతులు ప్రయత్నం చేస్తున్నారు . కానీ ఇప్పటివరకు అక్కడ చెరువులకు మేము అనుమతి ఇవ్వడంలేదు . ఉన్నవాటిపైన కేసులు పెట్టాము . వారు శాస్త్రీయంగా కాకుండా పూర్వకాల పద్ధతిలో చేసుకుంటున్నారు వాటికి కూడా అనుమతి ఇవ్వబడలేదు . ఏడవ కాంటూరు పైన పదవ కాంటూరు వరకు ఉన్న భూములలో 600 పైన చెరువులు 6100 ఎకరాలలో వారు వేసుకున్నారు . కొత్త చెరువులకు పర్మిషన్ ఇవ్వడానికి కలక్టరుగారు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు రాసిన తరువాత అక్కడ ఉన్న డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పరిశీలించి కృష్ణాజిల్లాలో ఉన్న మొత్తం 9 మండలాల్లో , వెస్ట్ గోదావరి జిల్లాలోని 7 మండలాలలోని వచ్చిన అర్జీలు పరిశీలించి జిపిఎస్ అనే ఇనుస్ట్రుమెంట్ ద్వారా అక్కడ బౌండరీలు తయారుచేయాలని అనుకున్నాము .

ఉ. 10.50

అందుకు కేంద్ర ప్రభుత్వం మనకు ఇంత వరకూ అనుమతి ఇవ్వలేదు. దానికి ఈ GPS ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా సర్వే చేసి వారికి పర్మిషను ఇవ్వడం జరుగుతోంది. కంటూరు 5 తరువాత, అంటే, కంటూరు 5 మరియు 10 మధ్యలో వుండే చెరువులకు సర్వే చేస్తున్నారు తప్ప ...

శ్రీ దాచూరి రామిరెడ్డి ః మరి అక్కడ ఎటువంటి అక్రమాలు జరగనపుడు కేసులు ఎందుకు పెట్టారు ?

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అక్కడ కొన్ని జరుగుతున్నాయి. జరుగుతున్న వాటిని ప్రివెంట్ చేయడానికే కేసులు పెట్టడం జరిగింది. అక్కడ వున్నవన్నీ ప్రైవేటు భూములు. మాకు రైట్ లేదు. వారికి దాదాపు రూ. 655 కోట్లు కంపెన్సేషన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే, కేంద్ర ప్రభుత్వం దానిని నెగిటివ్ చేసింది. మనం గత సమావేశాలలో కంటూరు 3కు దానిని రెస్ట్రిక్ చేయమని ఒక రిజల్యూషను చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అక్కడ సుమారు 14000 ఎకరాల చిల్లర ప్రైవేటు భూములు వున్నాయి. వారు అక్కడ వేస్తూ వుంటే, వేయనీయకుండా కేసులు పెట్టడం జరిగింది.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, ప్రపంచంలోనే అరుదైన సరస్సులలో కొల్లేరు సరస్సు ఒకటి. అటువంటి సరస్సును ఆక్రమణదారుల నుంచి స్వాధీన పరచుకుని పర్యాటకంగా అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. ప్రకృతి పరంగా చాలా అందమైన ప్రదేశం అది. అటువంటి ప్రదేశం మా వెస్ట్ గొదావరిలో వుండడం మా అందరి అదృష్టం . అటువంటి సుందర ప్రదేశం తిరిగి ఆక్రమణదారుల చేతులలోకి వెళ్లడం మన దురదృష్టం . ప్రభుత్వం మళ్లీ దానిని స్వాధీనం చేసుకోవాలి. మంత్రిగారు చొరవ తీసుకుని దానిని ఒక చక్కటి పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని మా జిల్లా వాసులం అందరం ఆశిస్తున్నాము. అటువంటి ఆలోచనలు ప్రభుత్వం దగ్గర ఏమైనా వున్నాయా అని మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే ఇది వైల్డ్ లైఫ్ శాంక్చురీలో వుంది. పర్యాటకులు వచ్చి సందర్శిస్తున్నారు. పక్షులు విదేశాల నుంచి ఒక పర్టిక్యులర్ సీజన్‌లో వచ్చి, బ్రీడింగ్ తీసుకుని వారి దేశాలకు తిరిగి వెళుతూ వుంటాయి. అక్కడ ఆక్రమణదారులపై కేసులు పెట్టడమే కాకుండా, మా ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్లు, 45 మంది మీద చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే అక్కడ స్థానికంగా వున్న రైతులందరూ కూడా తిరగబడడం జరుగుతోంది. అక్కడ బౌండరీ సిమెంటు పోల్స్ వేయాలంటే కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి వుంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిని చెట్లకు కట్టేసే పరిస్థితి వుంది. అయినా కూడా ఫారెస్టు డిపార్టుమెంటు అక్కడ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోంది.

MR.CHAIRMAN: Before, I adjourn the House for tea break, I would like to inform that the House will meet again at 12.15 p.m. and the Government will present the Budget for 2010 year. In between period, there is also a Cabinet meeting in the Assembly.

(Then the House was adjourned at 10.55 a.m. for tea break to meet again at 12.15 p.m.)

మ. 12.10

(సభ తిరిగి మధ్యాహ్నం గం.12.15 ని. లకు ప్రారంభమైంది.)

(మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ**

శ్రీ గాదె వెంకటరెడ్డి (ముఖ్యమంత్రి తరఫున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి) : నమస్కారం సార్, గౌరవనీయులైన అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి తరఫున శాసన మండలికి మీ అనుమతితో 2010 – 2011 బడ్జెట్‌ను సమర్పించడం నాకు లభించిన గౌరవంగా భావిస్తున్నాను.

(అనుబంధం)

పేజి నెం.2లో పేరా నెం. 3 తరువాత ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు.

పేజి నెం.5లో పేరా నెం.7 తరువాత ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు.

పేజి నెం.5లో పేరా నెం.8 తరువాత ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు.

పేజి నెం. 5లో పేరా నెం. 9 తరువాత ప్రతిపక్ష సభ్యులు శాసనసభ్యులకే ఉంది, శాసనమండలి సభ్యులకు లేదు.

పేజి నెం.12లో పేరా నెం.24 తరువాత ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు.

పేజి నెం.16లో పేరా నెం.33 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.17లో పేరా నెం.36 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.22లో పేరా నెం.48 ముందు

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా మంత్రులు ఎవరూ కనపడడం లేదు. బడ్జెట్ స్పీచ్‌ను బాయ్‌కాట్ చేశారా? ఇక్కడ ఎవరూ హాజరు కాలేదు. ఈ రోజు హాజరు కావలసిన మంత్రులు ఇక్కడ ఉండాలి కదా. బాధ్యత గల మంత్రిగారు బడ్జెట్ స్పీచ్ ఇస్తున్నప్పుడు ఛైర్మన్‌గారు సీరియస్‌గా తీసుకోవాలి.

MR. CHAIRMAN: I will look into it.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి :ఈ సభ అంటే లెక్కలేదు.

పేజి నెం.22లో పేరా నెం.51 తరువాత

శ్రీ చేరుపల్లి సీతారాములు : అది పోయిన సంవత్సరం కేటాయించారు సర్. మరల ఈ బడ్జెట్‌లో చూపించారు సర్. చేనేత కార్మికులను మోసం చేయడం తప్ప ఇంకొకటి కాదు.

పేజి నెం.23లో పేరా నెం.51 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.24లో పేరా నెం.54 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం .28లో పేరా నెం .66 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.29లో పేరా నెం.70 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.29లో పేరా నెం.72 తరువాత ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.31లో పేరా నెం.75 – ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.

పేజి నెం.31లో పేరా నెం.77 తరువాత ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అప్పుల బడ్జెట్.

మిస్టర్ ఛైర్మన్ ః 48 నిమిషాలు గుడ్ స్పీచ్.

శ్రీ దాడి వీరభద్రరావుః రూ.60వేల కోట్ల పన్నుల బడ్జెట్.

MR. CHAIRMAN: I congratulate Sri Gade Venkat Reddy garu for having present the Budget-2010. He read out the budget speech in 48 minutes.

Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Tuesday, the 23rd day of February, 2010.

(The House then adjourned at 1.04 p.m. to meet again at 10.00 a.m. on Tuesday, the 23rd day of February, 2010).